క్లుప్తంగా

పరదేశమ్మ పండగ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గ్రామకమిటీ సభ్యులు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి కాలనీలో వెలసిన పరదేశమ్మ వారి పండగ మహోత్సవాల కరపత్రాలను గ్రామకమిటీ సభ్యులు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. పండగ వివరాలను తెలియజేశారు. 8న తొలిరోజు ఉజిడి బండి తోలుట, 10వ తేదీన రాత్రి 7 గంటలకు అమ్మవారి పుట్టుక తెచ్చుట, 11వ తేదీన మంగళవారం సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమం, అదే విధంగా 17వ తేదీన సోమవారం రాత్రి 8 గంటలకు అమ్మవారి తొలేళ్ల పండగ ఘనంగా నిర్వహించనున్నామన్నారు. 18వ తేదీ ఆఖరి రోజున అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భారీ బాణసంచా నడుమ అమ్మవారి పండగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కణితి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలకు వినతి



అమృతరావు విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను పనిలోకి తీసుకోవడంతో పాటు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించేలా చూడాలని ఉక్కు శ్రామిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఉక్కు హిల్‌టాప్ కూడలి వద్ద స్మృత్యంజలి పార్కులోని ఉక్కు ఉద్యమ నేత అమృతరావు విగ్రహానికి నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో పాటు గత నెలాఖరు నుంచి విధులకు ఆపివేయడంతో కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిని వెంటనే పనుల్లోకి తీసుకుని, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, బొడ్డు రమణ, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏజీఎంకు అభినందనలు



ఏజీఎం రాజుకు అభినందనలు తెలుపుతున్న ఉరుకూటి బాబూరావు

అక్కిరెడ్డిపాలెం: భెల్ విశాఖపట్నం యూనిట్ కొత్త ఏజీఎం (హెచ్‌ఆర్) ఎం.వి.ఎస్.ఎన్.రాజుకు యూనియన్ ప్రతినిధులు శుక్రవారం అభినందనలు తెలిపారు. గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, సిటూ ప్రధాన కార్యదర్శి జి.టి.పి.ప్రకాష్, ఆయా యూనియన్ల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో లతీష్‌కు స్వీట్ తినిపిస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు రాంనగర్‌లో శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. మస్జిద్-ఆల్-మబీబ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి లతీష్ దంపతులు విందులో పాల్గొన్నారు. వారికి కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ స్వీట్స్ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఎం.డి.గౌస్, మసీదు ప్రతినిధులు హజారీ, షాబుద్దీన్, నూరహ్మద్, బాషా, మసీదు పెద్దలు, యూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



87వ వార్డులో ఇంటి గోడలకు స్టిక్కర్లను అతికిస్తున్న నాయకులు



68వ వార్డులో ఓ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న లతీష్



85వ వార్డు పెదమడకలో మహిళకు స్టిక్కర్ అందిస్తున్న నాయకులు

సంక్షేమంతో ముందుకు..

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- పండగలా ప్రారంభమైన 'మా నమ్మకం నువ్వే జగన్'
- ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్ల అందజేత



'మా నమ్మకం నువ్వే జగన్' కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు

పెదగంట్యాడ: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారి మద్దతును కూడగట్టి ముందుకు సాగాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. జీవీఎంసీ 64వ వార్డు పరిధి వెంకన్నపాలెంలోని పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ అభివృద్ధిని ఒక్కసారిగా బేరీజు వేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాల విమర్శలను పక్కన పెట్టాలన్నారు. పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను అతికించాలని కోరారు. ఇది ఒక కార్యక్రమం కాదని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేపట్టిన మహాయజ్ఞమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 98 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, క్లస్టర్ ఇన్‌చార్జిలు కులుకూరి మంగరాజు, రాజాన వెంకటరావు, మహ్మద్ గౌస్, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహపాత్రుడు, ఉరుకూటి చందు, నాయకులు కోమటి శ్రీనివాసరావు, దొడ్డి రమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకరనారాయణ, పూర్ణానందశర్మ, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

67వ వార్డులో..

గాజువాక : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి 67వ వార్డులో ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి గృహ యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఎన్.సూర్యనారాయణ, అచ్చంనాయుడు, రాజేష్, గంటా కామినాయుడు, పెనుగుల బాబూరావు, రవణమ్మ, బుజ్జి, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

➡ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని 73వ వార్డులో కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ప్రారంభించారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం స్టిక్కర్లను అతికించారు.

87వ వార్డులో..

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధి గణేష్ నగర్ సచివాలయంలోని కణితి నాయీబ్రాహ్మణ వీధి, ఏకలవ్యవీధి-1, రజకులవీధి తదితర ప్రాంతాల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలిసి వార్డులోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఇంటి గోడపై మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వ సుపరిపాలనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ 8296082960 ఫోన్ నంబరుకు మిస్ కాల్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్రరాజు, ప్రగడ గోవిందరాజులు, శీరం పాపారావు, సచివాలయ కన్వీనర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలసి ప్రతీ ఇంటికి వెళ్లి లబ్ధిదారులను కలిశారు. వారి ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఫోన్లపై జగన్ స్టిక్కర్‌ను అందజేశారు. 18 మంది కన్వీనర్లు, 200 మంది గృహ సారథులు గ్రూపులుగా వార్డులో నివాసాలకు వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు వరదాడ వెంకటరమణ, సంద్రాన నూకరాజు, నంబారు రాజు, నేలపాటి సత్యవతి, సయ్యద్ హుస్సేన్, నేలపాటి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: 85వ వార్డు పెదమడక, కొండయ్యవలసల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చేపట్టారు. గాజువాక మండల జేసీఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలో ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను వివరిస్తున్నారు. ఇంటి గోడలపై స్టిక్కర్లు అతికించారు. విందుల వరహాలు, పెదిరెడ్ల హరీష్, బళ్ల పైడిరాజు, దాసరి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

➡ అగనంపూడి ప్రశాంతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రామచంద్రరాజు, నాయకులు గుర్రం శ్రీను, జెర్రిపోతుల సోమునాయుడు, మామిడి శ్రీను, రాము, పండూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

➡ 79వ వార్డు లంకెలపాలెం, గొడ్డుపేటల్లో వైఎస్సార్సీపీ వార్డు ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. సుందరపు అప్పారావు, కర్రి నరసింగరావు, నెల్లి కన్నబాబు, కాతా నూకేష్ తదితరులు పాల్గొన్నారు.



73వ వార్డులో పాల్గొన్న కార్పొరేటర్ సుజాత



67వ వార్డులో పాల్గొన్న దేవన్‌రెడ్డి



అగనంపూడి ప్రశాంతినగర్‌లో ...

కరెంట్‌షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలు

అక్కిరెడ్డిపాలెం: నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి భవన నిర్మాణ కార్మికుడు తీవ్ర గాయాలపాలైన ఘటన 69వ వార్డు చుక్కవానిపాలెంలో శుక్రవారం చోటు చేసుకుంది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చుక్కవానిపాలెంలో ప్రధాన రోడ్డు పక్కన అనధికారిక షాపుల నిర్మాణం జరుగుతోంది. దీనిలో భాగంగా కాపుజగ్గరాజుపేటకు చెందిన గొంపా పైడిరాజు (54) నిర్మాణంలో ఉన్న ఒక శ్లాబ్ మీద సిమెంట్ చదును చేస్తున్నాడు. ఆ సమయంలో అతని చేతిలో ఉన్న ఐరన్ పనిముట్టు, సమీపంలోని కరెంట్ వైరుకు తగలడంతో పైడిరాజుకు విద్యుదాఘాతం తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనిని గమనించిన తోటి పనివారు షీలానగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రుని కి భార్య, పెళ్లయిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు చెప్పారు.

ఉక్కు కర్మాగార పరిరక్షణ అందరి బాధ్యత



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: వేలాది మంది కార్మికులకు ప్రత్యక్షంగా, లక్షల మంది ప్రజలకు పరోక్షంగా జీవనోపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 785వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో సంస్థకు చెందిన బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగ కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని మన రాష్ట్ర పార్లమెంట్ సభ్యులందరూ కలిసి పార్లమెంట్‌లో గళమెత్తాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను సమైక్యంగా ఎదుర్కొవడం కోసం కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇతర కార్మికులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



లైఫ్ చేంజింగ్ రివైవల్ సెంటర్‌లో ప్రార్థనలు

గాజువాక : గుడ్ ఫ్రై డేను గాజువాకలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్లు గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. క్రైస్తవ మత పెద్దలు అందరికీ ఆశీర్వాదాలు పలికారు.

➡ శ్రామికనగర్ దరి లైఫ్ ఛేంజింగ్ రివైవల్ సెంటర్, పీజే స్టీఫెన్‌పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. ఏసు క్రీస్తు మరణించిన విధానాన్ని, ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను మినిస్ట్రీస్ ఫౌండర్ డైరెక్టర్లు పీజే స్టీఫెన్‌పాల్, షైలాపాల్ ఈ సందర్భంగా వివరించారు.

➡ పాతగాజువాకలోని హోలీ క్రాస్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఫాదర్ జాయ్ థోమస్, ఫాదర్ జోజి, ఫాదర్ మరియదాస్ తదితరులు ఏసుప్రభువు త్యాగాలను వివరించారు.

వడ్లపూడిలో..

కూర్మన్నపాలెం: 87వ వార్డు పరిధి వడ్లపూడిలోని హోలీ ఫ్యామిలీ ఆర్‌సీఎం చర్చిలో గుడ్ ఫ్రైడేను నిర్వహించారు. ముందుగా క్రీస్తు శిలువ మార్గాన్ని అనుసరిస్తూ వడ్లపూడి వీధుల్లో సిలువ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ పి.రతన్‌కుమార్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు శిలువను మోస్తూ, ప్రజల పాప విముక్తికి చేసిన త్యాగాన్ని రెవరెండ్ ఫాదర్ పరంజ్యోతి ప్రజలకు వివరించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రపంచ శాంతి కోసం క్రీస్తు ఇచ్చిన సందేశాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రెవరెండ్ సిస్టర్ జూలిట్, రెవరెండ్ సిస్టర్ ఇలారియా, సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గవానిపాలెం చర్చిలో..

పెదగంట్యాడ: గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎంపీఎం సొసైటీ సీయోను ఆరాధన కేంద్రం దుర్గవానిపాలెం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి, భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శాంసన్, కార్యదర్శి శ్రీదేవి, ఉపాధ్యక్షుడు శామ్యూల్‌రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, మార్టుపూడి పరదేశి పాల్గొన్నారు.

గంగవరంలో శాంతి ర్యాలీ

జీయోన్ పీస్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడేను నిర్వహించారు. సీయోను ప్రార్థనా మందిరం సంఘం పాస్టర్ కేత పీటర్ (అప్పారావు) అధ్యక్షతన పాస్టర్ ఎలీసా సారథ్యంలో గంగవరం గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

రాంనగర్ చర్చిలో..

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు రాంనగర్‌లోని యునైటెడ్ ఇమాన్యుయేల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు క్రీస్తు సంకీర్తనలు ఆలపించారు. పాస్టర్ డాక్టర్ జాకబ్ ఎ.ఎస్.కుమార్, చర్చి అధ్యక్షుడు పి.అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.



వడ్లపూడిలో క్రీస్తు శిలువ ధారణను వివరిస్తున్న సంఘ కాపరి



గంగవరంలో శాంతి ర్యాలీ



హోలీ క్రాస్ చర్చిలో ప్రార్థనలు



రాంనగర్ యునైటెడ్ ఇమ్మాన్యుయేల్ చర్చిలో సంకీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

మంచి అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం



గాజువాక పీహెచ్‌సీలో..



ర్యాలీ నిర్వహిస్తున్న పెదగంట్యాడ పీహెచ్‌సీ సిబ్బంది

గాజువాక : గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య సూత్రాలపై ప్లకార్డులను ప్రదర్శించారు. మంచి ఆహారపు అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని వక్తలు తెలిపారు. సీహెచ్‌వో నాగ అప్పారావు, ఎంపీహెచ్‌ఈవో ఎస్ఎస్‌వీఎస్ రాజు, ఆరోగ్య సిబ్బంది వై.లక్ష్మి, ఎం.ఈశ్వరరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పెదగంట్యాడ: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని పెదగంట్యాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎంవీఎస్ అన్నపూర్ణ అన్నారు. ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పోషకాహారం, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ఆరోగ్య సమస్యలుంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, యూపీహెచ్‌సీ సిద్ధేశ్వరం సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అగనంపూడి: స్టీల్‌ప్లాంట్‌లో విధుల్లో ఉంటూ మరణించిన ఉక్కు అధికారి ఎన్.తాతారావు కుటుంబానికి సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామ అప్పారావు పదివేల రూపాయలను డీడీ రూపంలో అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ కిడిమి హనుమతురావు, కాసా పద్మరాజు పాల్గొన్నారు.

రాష్ట్రపతికి ఫిర్యాదు

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినట్లు రామ అప్పారావు తెలిపారు. ఉక్కు కర్మాగారం లోపల విధి నిర్వహణలో ఉండగా మృతి చెందిన అసిస్టెంట్ మేనేజర్ తాతారావు ప్రమాదం వల్ల మరణించినట్లు పోస్టుమార్టం నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఐదు రోజుల తరువాత మృతదేహాన్ని విధులు నిర్వహిస్తున్న చోట గుర్తించారని, దీనిపై యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి స్పష్టం అవుతోందన్నారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం ససేమిరా అనడం అన్యాయమని, నష్టపరిహారం కూడా చెల్లించలేదని అన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, ఉక్కు సీఎండీపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

'బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి'



పాతగాజువాక జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

గాజువాక : రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలను మానుకోవాలని పలువురు నాయకులు హితవు పలికారు. రాహుల్‌పై కక్ష సాధింపునకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్‌లో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం నుంచి రాహుల్ గాంధీ వచ్చారని, అలాంటి వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందుల కు గురి చేయడం తగదని పేర్కొన్నారు. ఉక్కు ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ బీజేపీకి ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నా రు. కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల ముత్యాలు, వై.టి.దాసు, జి.గణపతిరెడ్డి, వరసాల శ్రీనివాసరావు, డి.వి.రమణ, పిట్టా రెడ్డి, మోటూరి మహాలక్ష్మినాయుడు, జె.రామకృష్ణ, మంగా వెంకటరావు, కారు రమణ, గొందేశి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా హద్దు రాళ్ల ఏర్పాటు

సబ్బవరం: సమగ్ర రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దు రాళ్ల ఏర్పాటు ప్రక్రియ పక్కాగా చేపట్టాలని ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశించారు. మండలంలోని అయ్యన్నపాలెంలో నిర్వహిస్తున్న సమగ్ర రీ సర్వేలో భాగంగా చేపడుతున్న హద్దు రాళ్లు పాతే కార్యక్రమాన్ని ఆయన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టితో కలిసి శుక్రవారం పరిశీలించారు. సర్వే, రెవెన్యూ సిబ్బందిని రాళ్లు పాతే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సరిహద్దు రాళ్లు పోరంబోకు భూముల్లో పాతుతున్నట్లు మండల సర్వేయర్ శ్రీనివాసరావు ఆయనకు వివరించారు. 368 రాళ్లు పాతే ప్రక్రియ నేటితో పూర్తయిందన్నారు. గ్రామంలోని రైతుల కమతాల మధ్య హద్దురాళ్లు నాటేందుకు అధికారులంతా సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామంలో నాటేందుకు అవసరమైన 2,516 హద్దు రాళ్లను సిద్ధంగా ఉంచామని తెలియజేశారు. అదేవిధంగా విప్పాక అగ్రహారంలో రాళ్లు నాటే కార్యక్రమం ఇప్పటికే పూర్తయిందని అధికారులు వివరించారు. రాయపుర అగ్రహారం గ్రామంలో 574 సరిహద్దు రాళ్లకుగాను 165 రాళ్లను నాటామని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ఆయన వెంట కలెక్టర్‌తో పాటు ఆర్డీవో చిన్నకృష్ణ, రెవెన్యూ,ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.